
Regd No. N. 45 / M 3813

వెల ఒక అణా




ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ సం॥ ఆశ్వీయుజ శు॥ ౭ (౭-౧౦-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౪౪

బాల్కనులలో
విగుటకై జర్మనీ యత్నము
విఫలయత్నము

ఫ్రెంచి వినానాల
దాడులు

# బ్రిటనుపైదాడిని జర్మనీ మానుకొనుట

## జపానుతో ఒడంబడిక ఫలితము

సెప్టంబరు ౧౦వ తేదినుండి అక్టోబరు ౩వ తేది వరకు వచ్చినవార్తలలో జర్మనీ, ఇటలీ, స్పెయినుల ఆలోచన సమావేశములు ముఖ్యములైనవి స్పెయిను దేశీయాంగమంత్రి సూనర్ గారు జర్మనీ విదేశాంగమంత్రియగు రిబ్బెన్ట్రాఫ్ గారితోను, జర్మనీ నియంతయగు హిట్లర్ గారితోను, ఇటలీ విదేశాంగమంత్రియగు సియానో గారితోను, ఇటలీ నియంతయగు ముసోలిని గారితోను సంభాషించియుండిన సంగతి మాచియుంటిమి. సూనర్ గారు మరల అక్టోబరు ౧వ తేదినాడు ఉదయము ఇటలీరాజధానీ పురియగు రోముకు చేరిరి. సూనర్ గారు వెంటనే ముసోలిని గారితో సంభాషించిరి. ఆసమయమున సియానో గారుకూడ అచటనుండిరి. సూనర్ గారు అక్టోబరు౨వ తేది స్పెయిను రాజధానీపురికిపోయెదరని ఇదివరలో వార్త వచ్చియుండెను గాని ఆతరువాత సంగతి తెలియలేదు,

సూనర్ గారు ఏమిసంభాషించినదియు, నూతనమైనసంగతి తెలియుటలేదు. స్పెయినును యుద్ధములో తమపక్షమున చేరుటకై జర్మనీ, ఇటలీలు ఒత్తిడిచేయుచున్నవా ఆఒత్తిడికి స్పెయినులొంగునా అనుసంగతినికూడ నిర్ధారణగ చెప్పజాలము. ఒక సంగతిమాత్రము గమనించవలసియున్నది, స్పెయినులో ఆహారపదార్థములు సమృద్ధిగా లేనందువల్ల ప్రభుత్వమువారు ఒక్కొక్కరు ఏఏపదార్థములనెంతవాడవలెనను విషయములో పరిమితుల నేర్పరచియున్నారు. అపరిమితముగ అతిక్రమించికొందరు పదార్థములను అమ్ముచుండుటవలన, ప్రభుత్వమువారు ఆగ్రహించిరి. అట్టి వారికి పెద్ద పెద్ద జుర్మానాలేగాక శైదుబంగముకూడ విధించబడునని ఒక ఆజ్ఞను జారీచేసినారు,

హిట్లరు, ముసోలినీలు

హిట్లరుగారు, రిబ్బెన్ట్రాఫ్ గారితో కలిసి ప్రత్యేక మైనరైలుబండిలో అక్టోబరు ౩వ తేది అర్ధరాత్రి బర్లినునుండి ప్రయాణమై మ్యూనిచ్ మీదుగా [illegible] గంటలకు బ్రెన్నర్ కనుమకు చేరిరి హిట్లరుగారితోకూడ హెర్ కార్ల్ డీటిచ్ గారును, బర్లినులో ఇటలీ ప్రభుత్వ రాయబారియగు అల్ఫిరిగారును వచ్చిరి. అక్కడికి ముసోలినిగారు వారితో, రోం నగరములో జర్మను ప్రభుత్వపు రాయబారియగు హోర్ వాన్ మాకెన్సన్ గారిని తోడ్కొనివచ్చిరి, వెంటనే హిట్లరు ముసోలినిగారి రైలుబండిలో పోయి మూడుగంటలసేపు సంభాషించిరి మధ్యాహ్నము ౧ గం. ౫౦ ని లకు సంభాషణలు ముగిసెను సంభాషణల అంతిమ సమయమున జనరల్ [illegible] [illegible] మాధ్యాహ్నపు ఫలహారము తర్వాత సంభాషణలప్పుడు జర్మనీ, ఇటలీల విదేశాంగమంత్రులు [illegible] ౭ గం. ౪౦ ని. లకు [illegible] ప్రయాణమైరి [illegible] ర్వాత [illegible] నిమిషాలకు ముసోలిని [illegible] రోముకు ప్రయాణమైరి.

హిట్లరు ముసోలిని గారలు ఏవిధ [illegible] ఆలోచనలు చేసిరో [illegible] తెలియుటలేదు. కొందరిఊహ ఏమనగా ఆయుద్ధము [illegible] రాబోవు చలికాలములో జర్మనీయు సేనలు, ఇటలీయు సేనలు కలిసి ఆఫ్రికాలో [illegible] [illegible] [illegible] [illegible] మరియొకనా

జేమనగా. జర్మనీజపానులతోను ఇటలీతోను కలిసి ౧౦ఏండ్లఒడంబడిక గావించుకొనుటవల్ల జర్మనీకి బలమునెక్కువయైనదిగా బ్రిటనుపై ఇప్పుడే తొందరపడి దాడిప్రారంభింపనక్కరలేదని జర్మనుఅధికారులు జపానువిలేఖరులకు ఒక ప్రకటనలో చెప్పిరనువది ఈవిధముగా జర్మనీ బ్రిటనుపై దాడిమానుకొన్నను రష్యాతోసంఘర్షణ కలిగేటట్లు ఉన్నదని ఒకవదంతి వ్యాపించియున్నది ఇటీవలయూరపుఖండమంతటను సంచారముచేసి న్యూయార్కు నగరమునకు తిరిగివచ్చినట్టి రిచర్డుబోయరుగారు ఒక పత్రికకిచ్చిన వ్యాసములో రష్యావారుపోలెండులోని యుక్రెయినును, బాకులో పెట్రోలుగనుల ప్రాంతమును, పూర్వపుబాల్టికురాజ్యములను వదలిపెట్టవలసియుండును, లేదా జర్మనీయే ఇంగ్లాండును జయించినతర్వాతనో లేక ఇంగ్లాండుతో సంధిచేసుకున్నతర్వాతనో వాటినే తానే లాగుకొనగలదు —అనిగొప్పగొప్పనాజీఅధికారులు చెప్పుకొనుచుండినట్లు తెలిపినారు ఇందుకై రష్యాపై జర్మనీ గంపెయాత్ర [illegible] లో జరుగవచ్చునని వారువ్రాసినారు. జపానుతో ఒడంబడికవల్ల జర్మనీకికలిగినబలము ఈదాడికొరకై ఉపయోగించునని కొందరుకూడాఅల్లినారు, ఈఊహలన్నియు నిజమనిచెప్పవీలులేదు. జర్మనీవిదేశాంగమంత్రి రిబ్బెన్ట్రాఫ్ గారు రష్యాప్రధానమంత్రియగు మాలోటోవు సోవుముండినట్లు ఇదివరలో వినియుంటిమి. కొనివారుమాస్కోకుపోయినది లేనిది తెలి

## ౫ లక్షల ధనంకావలెను

హైద్రాబాదు హిందూకాన్ఫరెన్సు సంస్థాన హిందూ ప్రజామండలికొరకు అయిదు లక్షలరూ ల ధనము ప్రోగుచేయ నిశ్చయించి యుండెను హిందువులయందు ఐకమత్యమును పెంపొందించుటకువారి ఔన్నత్యమునకు హేతువు. దానికొరకు కార్యకర్తలవశ్యకము. యితర అవసరములు కూడ అనేకములుండును: వాటన్నిటినిగనము లేనిదిపొందుట అసంభవము అయిదు లక్షలధనము బహుకొద్దియైనను మెల్ల మెల్లగా కిస్తులక్రింద విజయదశమి (దసరా) పర్వదినమునుండి ప్రోగుచేయదలంచి యున్నాము ముందలి ౫॥ ౧ రు॥ ౫ రు॥ ౧౦ రు॥ ౫౦ రు॥ ౧౦౦ టికెట్లుపుస్తకముల అమ్మవేయించియున్నది వాటినమ్ముటకుముందలి వాలంటీర్లు కార్యకర్తలు అనాడు యిల్లిల్లుతిరిగెదరు అట్టివారు నాయొస్తాక్షరముగల అధికార పత్రములనుకలిగియుందురు

హిందూప్రజలు, అధికార పత్రముగల వారికి యోగ్యతానుసారము టికెట్లనుకొని సహాయము చేయుగలరని ప్రార్థించుచున్నాము ప్రియమైన హిందూధర్మమును హిందూసంఘమును రక్షించుటకన్న వేరుపన్నముండజాలదు హిందూధర్మము హిందూసంఘమునకివ్వబడు దానముకన్న వేరుశ్రేష్ఠమైనదానముండజాలదు. కొన హిందూప్రజలు సాహాయ్యము చేసి "శ్రమపైగలతమ్ముడే మనే విల్లడింతురు" గాకయని ప్రార్థించుచున్నాను. మాకిక దంబాస్వదలంచినవారు పైనపంపుద్వార సహాయ్యముచేయదలంచినవారు ఎల్లరముపైనిగ చేయగలరని ప్రార్థించు.

చాతుర్మాసదాన సమయమున మామండలి దానముసను తెచ్చుకొమ్మని సేనుసోదరీమణులతో ప్రార్థించుచున్నాము.

ఇట్లు,
అంబాదాస రావు,
అధ్యక్షుడు,
హైద్రాబాదు హిందూ ప్రజామండలి

## దసరా సెలవు

దసరాపండుగ వచ్చుటచే రాబోవు గురువారము పత్రిక ప్రకటింపబడదు.

యుటలేదు ప్రెస్సురకనుసవద్ద సంభాషణల సమయమునకుముందు వారుమాస్కోకుపోయి తిరిగివచ్చియుందురా? బర్లినులోజర్మనీ ప్రభుత్వపు అయానరాయబారము కలిసిసంభాషించి రష్యాపై ఒక దేశమునుండి ఇంకొక దేశమునకు సరకులను పంపెడి విషయములో ఒకఒడంబడికను కుదుర్చుకొనినట్లు వార్తవచ్చినది ఈవార్త రష్యాపైజర్మనీదాడి జరిగినవ్వుననుదానికి తగినట్లులేదు– రష్యాలో ప్రభుత్వపక్షమువారి పత్రికలగు "ప్రవ్దా" "ఇజ్వెషియా" లు రష్యాప్రభుత్వము ఇప్పటియుద్ధములో తటస్థముగనే యుండునని [illegible] [illegible] [illegible] లేకున్నది.

జాగ్రత్తతో పెద్దాకాలక్షేపం

హిట్లరు ముసోలినితో ఒక్కడు [illegible] [illegible] ఇతరసవ స్థలకూడ ఎన్నో యున్నవి [illegible] బ్రిటనుపై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జర్మనీయు [illegible] [illegible] ఈపదార్థాల [illegible] ముసోలినీలు [illegible]

## జర్మనీబ్రిటనులయుద్ధము

పగలు రాత్రియుకూడ బ్రిటనుపై జర్మనీపై బ్రిటిషువారివిమానాలును [illegible] దాడిచేయుచున్నవి– ఈవార్తలలో విశేషము లేవి యులేవు. ఇటలీ

ఆఫ్రికా ప్రాంతములో [illegible] ప్రదేశాలపై ఇటలీవారి విమానాలు, ఇటలీవారి ప్రదేశాలపై బ్రిటిషువారివిమానాలు [illegible] [illegible] చేయుచున్నవి– చెప్పదగిన విశేషములేవు.

ఆంధ్రపత్రికవినుండి

## దసరా సమావేశము—

## ఖేలు ప్రదర్శనము

[illegible]

# గోలకొండ డైరీ

అన్నియు అమ్ముకం అయిపోయినవి

ఇక మాకు జాబులు వ్రాయవద్దు-

# కాంగ్రెసు - సంస్థానములు

స్వరాజ్యము! (బ్రిటిషిండియాలో)

బాధ్యతాయుత ప్రభుత్వము!! (సంస్థానములలో)

ఈస్వాతంత్ర్య శంఖారావము భారతదేశమునకు చెందినదేకదా! అయినచో సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరముయెడ అఖిలభారత కాంగ్రెసువారి వైఖరియెట్టు, ఏరూపమున మారుతూవచ్చినది, సంస్థానములఎడ కాంగ్రెసువారి భావికార్యక్రమమెట్టిది— మొదలగువిషయములు చారిత్రికదృష్టితో విపులముగాచర్చించి పరిష్కరింపబడినది.

గ్రంథకర్త:—(వెనుక అఖిలభారత కాంగ్రెసుకార్యవర్గసభ్యులును, అఖిలభారతసంస్థాన ప్రజామహాసభాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులునగు)

శ్రీ॥ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

వెల ఆరు అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు



## హిందుస్థాన్ మ్యూచువల్

[illegible] కంపెనీ లిమిటెడ్, మచిలీపట్నం.

[illegible] [illegible] [illegible]

కార్యాలయ [illegible]

అయ్యా! నమస్కారములు

మనుకంపెనీలో నం. 2519 [illegible] [illegible] అయిన [illegible] పిరన్నగారు రు 1000/- [illegible] [illegible] చెల్లించి దురదృష్టవశమున [illegible] 14 6-40 తేదిని మరణించినారు [illegible] [illegible] తెలుపగా కంపెనీవారు [illegible] సంబంధించిన కాగితములన్ని 10 [illegible] అందజేసినారు. [illegible] కాగితములు పూర్తిచేయించి పంపించిన 10 [illegible] రు 1000/- [illegible] రూపాయలు B-A. 1806 [illegible] చెక్కును [illegible] బ్యాంకు ఆఫ్ ఇండియా హైద్రాబాదున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రతినిధిగారగు [illegible] [illegible] మాకార్యాలయానికి [illegible] కాగితములు అన్నిటియందు [illegible] విషయములో [illegible] [illegible] [illegible] చేయుచున్నాను.

ఇట్లు
[illegible]
27 9-40

[illegible]
నిజామాబాదు [illegible]

## శ్రీకన్యకాపరమేశ్వరి ఫండు

వైశ్యసోదరులకు విజ్ఞప్తి.

నేను సుమారు రెండుసంవత్సరములనుండి శ్రీకన్యకాపరమేశ్వరి కమేటీలో చేరి సాధారణ సభ్యునిగా నున్నాను. నేటివరకు నేనుసభ్యుడనని సంఘమునకు కమిటీవారికి తెలియును. అమ్మవారి పేర [illegible] సుమారు [illegible] వేలకు [illegible] చేసినట్లును ఈవిషయములో దర్యాప్తు [illegible] మిరియాల రామలింగముగారును అన్ని పనులు వదిలుకొని ఇప్పుడు రామనామస్మరణచేయుచు మన సంఘమునకు ప్రజాహితకార్యములుచేయుచున్నారని గోలకొండ పత్రికలో వ్రాసినారు. ఇదివిని నేనుసభ్యుడనుగా చేరితిని. ఈసమాచారముచాల సాతనాటి [illegible] కాని అమ్మవారిఫండునుయెందుకు విని యోగించుచున్నారు. యేయే ప్రజాహితకార్యములు ఆచరణలోకివచ్చినవి తెలియదు. సంఘమునకు, [illegible] సంవత్సరనివేదిక [illegible] కనబడలేదు. కావున ఆర్యవైశ్య మహాసభసంఘమువారు మరియు వైశ్యజనసంఘమువారి దీనివిషయమై తగువ్యవస్థచేయుటకు కమిటీయేర్పరచిన [illegible] తమదర్యాప్తు [illegible] చెప్పుకొనలేక [illegible] కమిటీ సహాయము [illegible].

ఇట్లు,
యాదయ్య.

## నాగులపహాడు దేవాలయముల దుస్థితి

పునరుద్ధరణకై ఆంధ్రహిందువులకు విజ్ఞప్తి

సూర్యాపేటతాలూకాలోచేరిన అన్నవరానికి సుమారు [illegible] మైళ్ళదూరమున నాగులపహాడు [illegible] ఈగ్రామము [illegible] శిల్పశాస్త్రము [illegible]

ఈగ్రామమునకు పడమరదిక్కుయందు [illegible] దేవాలయములు గలవు. ఈ రెండింటియందు ఒకచిన్న [illegible] ఈదేవాలయములు పూర్వము [illegible] పరిపాలించిన ప్రతాపరుద్రుని ప్రతిష్ఠయని శాసనముల ద్వారా తెలియుచున్నది. ఈదేవాలయములు [illegible] శిథిలములుఅయినవి. [illegible]

ఈ దేవాలయమును [illegible] శిల్పశాస్త్ర [illegible] ద్వారా [illegible] స్థాపనముచేయబడినది. [illegible] శిల్పశాస్త్ర [illegible] ద్వారమునందున్నా. [illegible]

[illegible] ఆంధ్రరాష్ట్రము [illegible] శిల్పశాస్త్రమునందు [illegible] కల్లదే [illegible] ఈదేవాలయములు పూర్వపు [illegible]

ఆంధ్రహిందువులందరిలో విజ్ఞప్తి [illegible]

ఇట్లు
[illegible] రామకృష్ణశాస్త్రి

## అయ్యో! సనాతన ధర్మమా?

రాయపాపపేట, [illegible]

[illegible] రాయపాపపేట [illegible] బ్రాహ్మణులనబడు గౌరిబిట్ల విస్సయ్యగారికిని [illegible] సనాతనధర్మమహాసభ పక్షమున రెండు లేఖలు [illegible] ద్వారా పంపినాను. అందులో [illegible] బాల్యవివాహనిషేధముకొరకు సభజరుపగా, దానిని [illegible] గారు మరియు గౌరిబిట్ల విస్సయ్యగారు [illegible] బాల్యవివాహనిషేధముకొరకు [illegible] వారికిప్రత్యవాదములర్పించి, [illegible] సనాతనధర్మపక్షమున ఒక [illegible] పండితులను బాల్యవివాహములే సర్వశాస్త్రసమ్మతములని సమర్థించి ప్రచారముచేయుటకు పంపుడునని వ్రాసినాను, కాని [illegible] గారు తప్పక ఇద్దరి పండితులను సనాతనధర్మపక్షమున పంపించి తమ పురుషార్థమును సార్థకముచేయుగలందులకు [illegible] నిమంత్రణమొసగుచున్నాము.

[illegible] బ్రాహ్మణులనబడు గౌరిబిట్ల విస్సయ్యగారు బాల్యవివాహనిషేధమునకు ప్రతికూలము గా [illegible] మీరు నేను చెప్పినట్టువినకున్న ఇక ముందుకు మీయిండ్లలో లగ్నములుమొదలగుకార్యములెవియుగూడచేయనని ఆదరించి [illegible] సంతకములు తీసుకొనుచున్నారు. నేను, మరియు నామిత్రులగు [illegible] దీనబంధు గారు వారింటికేగి "ఏమిటయ్యా యీ ప్రకారము దొంగసంతకాలు దీసుకొనుచున్నారు? బాల్యవివాహములే మనవేదశాస్త్రములకనుకూలములని మీరునమ్మినచో అందరిలో నొప్పించి సమర్థించి సంతకములుదీసుకొనవలయును, [illegible] దొంగసంతకములుతీసుకొని విద్యావిహీనులగు ప్రజలను మోసముచేయుట [illegible] ఇందుకనీచాతినీచములుగూడ ప్రయోగించిరి. [illegible] మాఇంటికిమిమ్ములనెవ్వడురమ్మనాడని [illegible]

చెప్పినమాటను [illegible] చెప్పకున్న [illegible] కారణముచే వీరుతమమొదట భార్యను త్యజించి, [illegible] ప్రాంతమునుండి రజస్వలయైనయొకకన్యను ఖరీదుచేసుకొని అన్నట్లు [illegible] తెచ్చుకున్నారనుట ముఖ్యముగా గమనించవలసినవిషయము.

యింకొ బాల్యవివాహమును సమర్థించుటకై వీరయిప్పుడు [illegible] కన్యరజస్వలయైన యెడల [illegible] వివాహము చేసినట్లయిన అకన్యయొక్క పితరులు [illegible] ధర్మముద్వారా ప్రవచించు [illegible] కాని పరాశరస్మృతిలో యీవిధముగ లేదు.

శ్లో॥ ప్రాప్తేతు ద్వాదశేవర్షే యః కన్యాంనప్రయచ్ఛతి,
మాసి మాసి [illegible] స్తస్యాః పిబంతి పితరః స్వయం
[illegible] బ్రహ్మహత్యా [illegible]
[illegible]
పరాశరస్మృతి అధ్యాయము ౭, శ్లో [illegible]

[illegible] దగ్గరనుండి తప్పక [illegible] నొక్కిమాటలవేయుచు [illegible] అకన్య యొక్క—మాసికధర్మముచే ప్రవచించు [illegible] ఎవరైతే [illegible] వివాహముచేసుకుందురో అట్టిబ్రాహ్మణునకు మొహిడకు [illegible] పంక్తిలో భోజనము పెట్టరాదు, అట్టివిప్రుడు దున్నపోతు [illegible] యనుచున్నారు కాని సనాతనధర్మపక్షమువారా! ఆలకించండి కన్నులు తెరచిచూడండి. వేదశాస్త్రిసాహసములన్ని [illegible] పరాశరస్మృతిప్రకారమే చూచియున్నను, యెందరో సనాతనధర్మములవారు తమకన్యలకు [illegible] సంవత్సరములకే వివాహములు చేయుచున్నారు ఆయితేవీరందరు [illegible] కారాదా? ఎందరో బ్రాహ్మణులనబడువారు విద్యావిహీనులై మన ప్రాంతమునకన్యలు దొరకక బ్రిటిషు ప్రాంతమునకేగి వివాహమాడుచున్నారు. ఇందుకుప్రత్యక్షము రాజన్నపేట బ్రాహ్మణులనబడు గౌరిబిట్ల విస్సయ్యగారినేచూడండి [illegible] మావిస్సయ్యగారు మనమోహరుకనుక నే, మేమువారిస్వగృహమునకేగితే సన్నిధిగూడ [illegible] వీరితోనెవ్వరుగూడ [illegible] పంక్తిభోజనమిడరాదు. ఇందుకువిరుద్ధముగా నాచరించిన [illegible] పరాశరస్మృతి [illegible] ప్రమాణముకాదా?

మహాభారతము ఆదిపర్వము [illegible] అధ్యాయములో పరాశరుడు [illegible] సత్యవతిని [illegible] వివాహమునకు పూర్వమే [illegible] చేసెనని వ్రాయబడియున్నది. ఆప్పుడే వేదవ్యాసుడు జననమొందెను. [illegible] ప్రమాణమా, [illegible] ప్రమాణము?

ఇట్టివారిని మా సనాతన ధర్మరక్షణ [illegible] సమర్థించి తమపురుషార్థమును సార్థకము [illegible] కోరుచున్నాము మరియు కలియుగమున పరాశరస్మృతి [illegible] వేదములు, శాస్త్రములు, మహాభారతము, రామాయణము, మనుస్మృతి, [illegible] మరియు ఇతర ధర్మగ్రంథములన్నీ వ్యర్థములేనా? తగుసమాధాన మొసంగగలరు.

మాగౌరిబిట్ల విస్సయ్యగారు, మరియువారి తమ్ములగు పండయ్యగారు బాల్యవివాహనిషేధమునకు ప్రతికూలముగా గ్రామములోని విద్యావిహీనులగు ప్రజలను మోసముజేసి దొంగసంతకములు తీసుకొనుచున్నందున ఒకానొక కారణముచే మాగ్రామమునకు [illegible] పోలీసు [illegible] గారు వీరి [illegible] పోలీసుఠానాలోకిపిలిపించి యీప్రకారముగా దొంగసంతకములు తీసుకొనుటకు [illegible] సమాధానమొసంగలేరి. [illegible] ఇక ముందు ఈప్రకారము మోసగించవలదని హెచ్చరించి [illegible] కావున సనాతనులనబడువారు దొంగసంతకము [illegible] పోలీసు [illegible] అయ్యో! సనాతన ధర్మమా?

ఇట్లు,
[illegible] వాసుదేవారెడ్డి

## ఆలంపూరువార్తలు

మాఊరికుస్తీ

(స్వ.వి)

"చూచిఆనందింపదగిన అద్భుతమగు కుస్తీ, హాసన్ సాబు నాగేందర్ పహిల్వానులకు సప్టంబరు ౩౦ నాడు ఆలంపూరులో జరుగును. అడీజనాబు తహసీల్దారు సాహేబుగారి అధిపత్యమున అద్భుతంగా కుస్తీజరుగును అధ్యక్షులు గెలుపొందినవారికి మెడల్ ఇత్తురు. ఆదాయంసగము భాగం ఆలంపూరు బోర్డింగువారికి ఇవ్వనగును. ఇందువలన ప్రాణ్యమగుట పుణ్యమును పురుషార్థమునగును. ఇట్లు' రాఘవేందర్ రావు జజాబువకీలు".

అని ఒకకరపత్రం పంచిపెట్టబడెను. గ్రామాలకు మనుష్యులపంపి టిక్కెట్లు అమ్మించి. కుస్తీనాడు ౧౮౦౦ మది రంగములోప్రేక్షకులుగా కూడిరి. సుమారు ౫౦౦ రూపాయీలు వసూలయ్యెను. రాఘవేంద్రరావు వకీలుగారు వకాలతుకన్ననూ కవిత్వంలో ప్రఖ్యాతి గాంచినవారు. వారినాలుకపైనున్న దోషమో నేనేమానోరుతెరచి పరీక్ష చేయలేను. జజబుఆను సాంకేతిక వినామునైన రాఘవేంద్రరావుగారికుస్తీ నోటీసులో కొన్ని ద్వ్యర్థులుగాను అర్థవంతములుగాను పరిణమించెను.

మాఆలంపూరులో రెండుపార్టీలున్న విషయం లోకాలలో ఇదొకగాలి. ఊరూర రెండుపార్టీలున్నవి విశేషముగారెడ్లనేఈరోగంబాధించుచున్నది. ఆలంపూరులో రెడ్లులేకున్న ఇతరజాతులవారు "శాలిహాప్" అనేవలీయొక్క ఉరుసునాడు రెండుపార్టీలుగా కొంతయుద్ధకాండజరుపుతారు. యుద్ధసామగ్రియేమనగా పేడ, నుగ్గులు, రాళ్ళు; కట్టెలు, పాతచెప్పులు, మురిగిపోయిన కోడిగుడ్లు, హిట్లరుకుగూడా ఈఆయుధాలు లేనేలేవంటే మీరంతానమ్ముతారోలేదో. ఈపార్టీలవారిలోన ఎవ్వరైన రాత్రిలీలావిలాసంగా "చిటుకుపునకసంతెచీకటిపేళ" సందుగొందులలో తిరిగితే వారికిఎప్పుడైనా పచ్చిపేడముద్రలు అంటించబడును.

ఇకప్రస్తుతకథకు మళ్లివత్తము. కుస్తీజరిగించి గ్రామాలనుండి వచ్చినవారు చాలాశ్రద్ధతో జమాయించియున్నారు వినోదం చాలాశ్రద్ధతో చూస్తామనుకదా అనుకొన్నారు. నామాగారు ఐదినిక్కని చిటికెలో ఫట్ మని చిత్తుచేసినట్లుగా నాగేందర్ పహిల్వాను ౫ నిముసాలలో హాసన్ పైల్వానును చిత్తుకొట్టినాడు. ఇంకేముంది. రెండుపార్టీలు ఎగబడెను. రాళ్ళు, పేడ ఆయుధాలు ఆకాశానికెగసుకొంటూ ఫెళ్ఫెళామని శబ్దంచేయుచుంటూ గుయ్యుమని మోదుతూ గగనమంతా కప్పుచున్నవి. సర్కిలుకు మంది దిక్కులతోచక పారిపోయినారు ౨౦ మందికి దెబ్బలుతగిలెను, క్రిందపడ్డ ఒకరిద్దరు పోలీసులుమాత్రం మెరి రాఘవేంద్రరావుగారు ప్రకటించినట్లుగా ఇది "అద్భుతమైన" కుస్తీ గెలిచిన "మెడల్ ఇత్తురు" అనిరికాని గెలిచినవారికి మెడలువిరుతురు" అని సవరించుకుంటే సరిపోతుంది. ఇంతలో "తాము పాల్గొనవలెను" అనివకీలు గారు ప్రకటించిరి. అక్షేత్రపేక్షకులు పాల్గొని రాళ్ళయుద్ధంచేసిరి. పాల్గొంటే "పురుషార్థము" ఉంటుందిఅన్నారు. మంచిపౌరుషం వ్యక్తమయ్యెను. తుదిలో "నగుకు" అనుపదము ప్రకటింపబడెను కొందరునగిరి, కొందరుఏడ్చిరి. ఇదిమాఊరి "చూచిఆనందింపదగిన అద్భుతమగుకుస్తీ" చరిత్ర ఏదియెట్లుపోతే నేమి బోర్డింగుకు పైకం కొంతనూలయ్యెను,

## హరిజనపాఠశాల

ఖిలేపాపురం, అక్టోబరు ౧

ఈగ్రామములో దాదాపు ఆరుమాసముల నుండి హరిజనపాఠశాల నడుపబడుచున్నది. పాఠశాలకూడ మంచియభివృద్ధిలోనే యున్నది. బాలురసంఖ్య యిరువైఆరువరకుయున్నది. ఉపాధ్యాయుడగు బి. ఆశీర్వాదము గారు (నూతన కుడు) ఉత్సాహవంతుడు. కొద్దివేతనమైన సంపాదించిపట్టుదలతో నవీనపద్ధతులచే విద్యాభ్యాసము చేయుచున్నందుకు ప్రశంసాపాత్రులు. తెలుగుతోపాటు ఇంగ్లీషుకూడ బోధించుచున్నాడు. ఆట్టిపాఠశాలకు నేనుపోయినాచుసరికి ముగ్గురు నలుగురు బాలికలుకూడ కలరు. ఈపాఠశాలలో స్త్రీలకుకూడ స్థానముయిచ్చారాయని నేనడుగగా, ఉపాధ్యాయునిభార్య వేతనములేకయే బాలికలకు బోధించుచున్నదని తెలిపినది.

ఇట్టిపాఠశాల పూరిప్రక్కన ఒక పూరిగుడిసెలోయున్నది. బాలురపై మారెకంత చింపిరి గుడ్డలుతప్ప ఇంకేవిలేనందున కొంచెము అసహ్యముగాయున్నది. ఈ పాఠశాలఉపాధ్యాయుడే రాత్రిపూట కార్మిక, కర్షకులకు వేతనములేక విద్యనేర్పుచున్నాడట. ఉపాధ్యాయునిచేతనము ఇక్కడి యుత్సాహవంతులగు యువకులు శ్రీయుత యం వెంకటస్వామి, లక్ష్మణాచారిగారలు భరించుచున్నారట. ఎనిమిదివందల గృహసంఖ్యకు మించిన ఇట్టిగ్రామములో ఈపాఠశాల ఒకపూరిగుడిసెయందు వుంచుటవలన విద్యాగంధము లేనిగ్రామమని బయల్పడదా? కనుక ధనవంతులగువారు చందాలుయిచ్చి పాఠశాలభవనమును కట్టించినయెడల హరిజనులవిద్యాభివృద్ధికి తోడ్పడినవారలుకాగలరు. ఇట్టిపాఠశాల కొద్దిదినములలోనే మంచియభివృద్ధికి రాగలదని నాదృఢవిశ్వాసము.

ఇట్లు

పి. పి. లింగయ్య గుప్త.

## పాల్వంచ సంస్థానము

అధికారుల రాకపోకలు

(స్వకీయవిలేఖరి)

వరంగల్ సు ఎగగు సా॥ గారు సంస్థానమునకువచ్చి భూస్వాలవారీలకచ్చేరి తనిఖీచేసివెళ్ళిరి. పాల్వంచకువచ్చి కొత్తబిల్డింగులను చూచివెళ్ళిరి.

సంస్థానడివిజన్ సా॥ గారు బూర్గంపాడునందు వారంరోజులనుంచి సంస్థానతాళ్ళలు కచ్చేరిని జంగ్లాతుమొహతెమీంకచ్చేరిని తనిఖీచేయుచున్నారు.

సంస్థానపోలీసు మొహతెమీం సా॥ గారు దమ్మపేట పైపులకువెళ్ళి తనిఖీచేసి వచ్చినారు.

### పాల్వంచ కొత్తబిల్డింగులు

ఇవి చాలవరకు తయారైనవి. అక్టో ౧ నుంచి సంస్థానకచ్చేరిలన్నియు యిక్కడకు వచ్చుచున్నవి చున్నారు. క్రింది యుద్యోగస్థులకుకూడ తగిన వసతుల నిర్మించ యత్నించుచున్నారు.

### భాషానిలయము

శ్రీ అశ్వారాయ ఆంధ్రభాషానిలయం, పాల్వంచ. దీనిభవనమునకు కొలది మరమ్మతులు జరుగించవలసియున్నది. గ్రామస్థుల శ్రద్ధవహించి నచో ఈపని త్వరలో పూర్తికాగలదు. కార్యాటంకముగ నున్నందున సభ్యులలో కొంత నిరుత్సాహము జనించుచున్నది, గ్రామప్రముఖులు ఇకనైన శ్రద్ధవహింతురుగాక.

గ్రంథాలయాధ్యక్షులైన శ్రీయుత కో. వెం రా,ల,నా. శర్మ గారికి ఆంధ్రభారతీతీర్థవారు సాహిత్యవిశారద బిరుదము ప్రసాదించుటచే అభినందనసమావేశమొకటి జరుపవలెనని చందాలువేయుచున్నారు. బహుశ కార్తీకమాసంలో జరుప కార్యదర్శులు తీవ్రకృషి చేయుచున్నారు.

### ఆంధ్రవాఙ్మయ సేవాసమితి

దీనిసహాయ కార్యదర్శులును, జేంసూరు వాస్తవ్యులునగు శ్రీ బెల్లకొండ చంద్రమౌళిశాస్త్రిగారు ఆంధ్రవాచస్పతి కార్యాలయము వారి వ్యాసరచనాపోటీలకుపరీక్షలకు ఆంధ్రాభ్యుదయమునుగురించి వ్యాసమువ్రాసి అందు ప్రథమతరగతియందు ఉత్తీర్ణులై "వ్యాసరచనాప్రవీణ" అనుబిరుదమును రు ౨౫/- పుస్తకబహుమానమును బడసిరని తెలియుచున్నది.

# గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ శు॥ ౭
సోమవారము

## ప్రేమాంజలి

మహాత్మా గాంధీగారికి మొన్న ౨ అక్టోబరునాడు ౭౨వ సంవత్సరము ప్రారంభమైన ది- ఈ సందర్భములో ఒక వారము దినాలపాటు ఖాదీవారమని నిర్ణయించి ఖద్దరు వ్యాపకానికి భారతదేశమంతటను ప్రజలు ప్రయత్నములుచేయుట పరిపాటియైపోయినది. గాంధీగారికి కొన్ని ముఖ్యమూ సిద్ధాంతములందు ప్రీతియు అభిమానము మెండుగానున్నవి. సత్యము, అహింస, ఖద్దరు అనునవి ప్రధానమైనట్టివి. ఈ మూడును లేనివారు వారి అనుయాయులుకారన్నమాట.

మహాత్మాగారి జన్మదివస సందర్భములో వారికి చిరాయుష్యమును ఆరోగ్యమును, వారి సిద్ధాంతములకు విజయమును చేకూర్చుటకై మేము పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము. కోట్లకొలది భారతీయుల ఆశయములును ఇవే. గాంధిగారు మూర్తీభవించినప్రేమ. అపరహరిశ్చంద్రావతారము. ముండ్లకిరీటమును దాల్చిన రెండవ జీసుప్రవక్త. అహింసను రాజకీయరంగములో లక్షలజనులచే నాచరింపజేసిన రెండవబుద్ధావతారము సచ్చిదానందరూపి. నిజమైన కర్మయోగి సర్వప్రపంచ ఖ్యాతిగాంచిన మహానాయకుడు. ఖండఖండాంతరముల వారిచే స్తుతింపబడిన లోకోత్తర పురుషుడు అద్దమువంటి నిర్మలుడు. సదా ప్రసన్నుడు. భారతీయులకు ఆత్మగౌరవము, అన్యాయ ప్రతిఘటనశక్తిని, సంఘటనమును, నూతన తేజస్సును కూర్చిన ప్రజ్ఞాశాలి.

ఇట్టి సర్వజనప్రియుని అందరును సమానంగా ప్రేమింతురని చెప్పము. అది ఈనాడు అసంభవము. ఖిలాఫతు నాటి కాలములో పంజాబు దురంతాల కాలములో గాంధిగారిని అందరు బాగు ప్రేమించిరి అప్పుడు హిందూముస్లిం ద్వేషాలు బాగా పెరిగిపోయినవి ఈ కలుషిత వాతావరణములో వారిని దూషించువారును కలరు అనాడు భూషించినప్పుడు వారుప్పొంగలేదు. ఈనాడు దూషించినప్పుడు వారు విచారపడ లేదు. వారు నిర్ద్వంద్వులు. సమచిత్తులు. హిందువులలో చాలమంది సనాతనులకు వారిపై ప్రీతి తగ్గినది. గాంధీ అస్పృశ్యులను అంటవచ్చునని చెప్పలేదా? బాల్యవివాహములు వారికేమాత్రమున్ను ఇష్టముకానివి వితంతూద్వాహానికి వారు సుముఖులు కావున సనాతన దృష్టిలో గాంధీమహాత్మునకు "ఆంగ్లమానస పుత్రుడు" "అధునాతనుడు" "సంఘవిప్లవకారి". ఇట్టి బిరుదులెన్నో వారికి దొరికినవి- అంతే కాదు. వారిని అపనిందల పాల్చేసినారు కొన్ని మాసాలక్రిందట గాంధిగారే హరిజన పత్రికలో సనాతనులు తననుగురించి చేసిన నింద్యమైన అబద్ధ ప్రచారాలను గురించి వ్రాసియుండిరి. ఇట్టివి లెక్కపెట్టదగినవి కావు ఇవి తాత్కాలికమైనవి. ప్రతియుగములో ప్రతి మహాపురుషుని కాలములో మహాపురుషుల దివ్యతేజస్సును చూడనోర్వలేనివారును ఉండిరని చరిత్రప్రసిద్ధము పురాణాలలోను ఇట్టివి మనకు గోచరించుచున్నవి.

గాంధీమహాత్ముని సిద్ధాంతములు జనులలో బాగుగా వ్యాపించుచున్నవి. వారిజీవితచరిత్ర అపూర్వమైనట్టిది- ప్రపంచములో కల్లను వారి "ఆత్మకథ" వంటి మరొక గ్రంథము లేదు- ఇంకను దానిని చదువనట్టిదౌర్భాగ్యులు మనరాష్ట్రములో లక్షోపలక్షలుగా విద్యావంతులలో నేయుండిన ఆశ్చర్యముకాదు- గాంధీగారి "ఆత్మకథ" ప్రతి గ్రంథాలయములో నుండదగినట్టిది ప్రతివిద్యావంతుడు చదువ దగినట్టిది.

మహాత్మా గాంధిగారికి "శతమానం భవతి" సందేశ మాయుచు ఇచ్చి శాపా[illegible] భగవంతుని మనసారా ప్రతిభారతీయుడును ప్రార్థించుగాక- పరమాత్ముడు వారికి ఆయురారోగ్యమును ప్రసాదించుగాక.

---

## వైస్రాయిగారితో సంభాషణ

### గాంధి మహాత్ముని అభిప్రాయము

—వార్ధా అక్టోబరు 3

రాజప్రతినిధి సంభాషణల గురించి మహాత్మ ఈక్రింది ప్రకటన గావించినాడు.—

"సరియైనరీతిని తమవిధిని మిక్కిలిసులభముగా నెరవేర్చుటకు అవకాశమున్నను బ్రిటిషు రాజకీయ నాయకులు తమవిధిని నెరవేర్చుటలో విఫలులైనారు యుద్ధములో చేరుటకు దేశీయులందరును అంగీకరించియున్నచో ఎవరో కొద్దిమంది యుద్ధమునకు ప్రతికూలముగా జరిపిన ఆందోళనమును ప్రభుత్వమువారు లెక్కచేయకుండవచ్చును. కేవలము అహింస మీదనే ఆధారపడి యుద్ధమును గురించి తమ అభిప్రాయములను దేశీయులు తెలుపకోరినను అట్లు తెలుపకూడదని ప్రభుత్వమువారు ప్రజలకు వాగ్బంధనం చేసినందువలనను భారతీయులు బుద్ధిపూర్వకముగానే యుద్ధములో చేరినారని బ్రిటిషువారు తెలుపుచున్న ప్రచారము నిజముకాదని స్పష్టమయినది. కాంగ్రెసువారి సూచనకు ప్రభుత్వమువా రంగీకరించియున్నచో భారతీయులవల్ల లభించియుండెడి సహాయము బ్రిటిషువారికి మిక్కిలి అమూల్యమైనదిగ వుండెడిది. సంధిచేసుకొనుటకు తగినకాలము యెప్పుడో ఒకప్పుడు వచ్చితీరును. అప్పుడు గౌరవయుతమైన సంధికుదురుటకు తగినరీతిగా అహింసపై ఆధారపడిన పక్షమువారు మిక్కిలి శ్రేష్ఠముగా పనిచేసి యుండెడివారు

లండను టైమ్సు విమర్శకు సమాధానము.

నాకోరికకు వైస్రాయిగారు అంగీకరించుటను గురించి "లండను టైమ్సు" దినపత్రిక వ్రాసిన విమర్శను నాకుచూపించినారు. కాలానుగుణ్యముగా పనిచేయగల సామర్థ్యమునాకు చాలఅధికముగావున్నదని "టైమ్సు" పత్రిక వ్రాసింది. ఇది నన్ను ప్రశంసించుటయే దీనిని నేనంగీకరించుచున్నాను ఇటువంటి సామర్థ్యముండుట చాలాగొప్ప విషయమే. కాని దీనికికూడా ఒక పరిమితిఉన్నది- రెండవ పక్షమువారికికూడ ఇష్టమున్నగే గాని యిది ప్రయోజనకారికాదు. ఈ సారి నేను వైస్రాయిగారితో మాటలాడినప్పుడు యీసమాధానభావం లేశమైనను నాకుకనబడలేదు. వైస్రాయిగారు అత్యధికమైన సౌజన్యముతోనే నాతో మాట్లాడిరి గాని తన అభిప్రాయమే సరియైనదని నమ్ముటవల్లను తనపట్టుదలను కొంచెంకూడ వదలలేరు రణరంగములో బ్రిటిషువారు ప్రపంచములో అన్ని దేశములవారికిని అపూర్వమగునట్టి ప్రజలతోను ధైర్యముతోను యుద్ధముచేయుచున్నారు. కాని నైతిక విషయములలో కలిగెడి కష్టముల నెదుర్కొనుటకు తగిన ధైర్యము వారికిలేదు బ్రిటిషు రాజకీయములలో నైతిక సూత్రములక [illegible] కమే లేదేమో అని నాకు తరుచుగా ఆశ్చర్యము కలుగుచుండును.

---



## నవ్యాంధ్ర సాహిత్యవీధులు

([illegible])

[illegible] మహా [illegible] చరిత్ర ఇంతవరకు [illegible] చరిత్ర వ్రాయబడలేదు— ఇప్పుడు ఆధునిక ఆంధ్రచరిత్రను బయలుగ మన్నాయి [illegible] సుప్రసిద్ధచరిత్రకారుడగు [illegible] సీతారామయ్య యం. ఏ., గారు, ఈ మనమాతృదేశాభిమాని, మాతృభాషాభిమాని [illegible] ఈ గ్రంథాన్ని ఇట్లా వ్రాయగలిగేరు. [illegible] ఈ గ్రంథా[illegible] శాస్త్రిగారి [illegible] ఆంధ్రులమంతా ధన్యులమని చెప్పవచ్చును [illegible]

[illegible] పండితులు [illegible] గ్రంథాలను వ్రాయడం [illegible] ఆయాసమైనా [illegible] ఎంత లేకన్నా [illegible] ఆంధ్రవాఙ్మయము [illegible] సీతారామ శాస్త్రిగారు [illegible] ఈ చరిత్రలో [illegible]

ఆవకాశ [illegible] ఆంధ్ర వాఙ్మయచరిత్రలో [illegible] ఈగ్రంథం [illegible] ఉపయోగకరంఅనిపించింది [illegible] శాస్త్రిగారు ఈ గ్రంథా [illegible] వ్రాయుటయు [illegible]

---

# బహద్దరుయార్జంగు ధోరణి

## సమన్వయించరాని వాదము

ఇటీవల సమాశేశమైన ౧౫శైహాదుల్ ముస్లిమీన్ (టి) వార్షికమహాసభలో నవాబుబహద్దరు యార్జంగుగారు ఇచ్చిన ఉపన్యాసమును చదివే అవకాశము చిక్కెను. ఉపన్యాసము పరస్పర విరుద్ధభావములతో నిండియున్నది. ఇంతకు పూర్వము అనేక సందర్భములలో బ్రిటిషుఉన్నతాధికారులు (British Paramountcy) ఈ రాష్ట్రవ్యవహారములలో జోక్యములు కలుగ జేసుకొను అవకాశము హైదరాబాదుప్రభుత్వము యిచ్చినదని ఘాటుగా, ఖండితముగ విమర్శించినదని జ్ఞాపకమున్నది. పూర్వము చేసిన ఈవిమర్శనలకు విరుద్ధముగ సరిహద్దు సుబాలోని ఆశ్రీదిపఠానులను సైనికులలో చేర్చుకొమ్మని బ్రిటిషు ఉన్నతాధికారులు చేసినసూచనలను హైదరాబాదుప్రభుత్వము నిరాకరించినదని తమ అనూయతను, అసమ్మతిని మొన్నటి ఉపన్యాసములో వ్యక్తపరచినారు. పూర్వము అనేకపర్యాయములు బ్రిటిషువారిసూచనలను జోక్యముగా ఎంచి, ఖండితముగ విమర్శించినదియు, ఇప్పుడు ఆఫ్రీదిపఠానుల సైనికులలో చేర్చుకొమ్మని బ్రిటిషువారు చేసినసూచనలను హైదరాబాదు ప్రభుత్వము నిరాకరించినదని అసూయతను తెల్పిన భావవైరుధ్యమును నవాబుసాహెబుగారు ఎట్లుసమన్వయపర్చెదరో అభేద్యముగ నున్నది. ఇపుడు వారు తలపెట్టిన అఖిల హైదరాబాదు సంపూర్ణస్వతంత్ర మహమ్మదీయ సామ్రాజ్యస్థాపనయొక్క ఆశయములకు ఆఫ్రీదిపఠానులను సైనికులలో చేర్చుకొనుట అవసరమని తలచుచున్నారో! లేక ఎంతో శైన రహస్య మాశయములు, గూఢార్థములు ఇందులో ఇమిడియున్నవో! రాష్ట్రపుసైనికులలో ఇపుడు ఆఫ్రీదిసైనికులను చేర్చుకొనుట శ్రేయస్కరమని నవాబు సాహెబు గారు తలచుట, రాష్ట్రపుప్రతి శ్రేయోభిలాషికి విచారమును కలిగించును.

నవాబుసాహెబుగారు ఒకస్వతంత్ర అఖిల హైదరాబాద మహమ్మదీయ సామ్రాజ్యస్థాపన ఊహలలో నున్నారు. దీనికై ఒక ఉద్యమమును కూడా లేవదీసినారు. బలవత్తరమైన సైనికపు ఏర్పాటులతోను సంపూర్ణ స్వాతంత్ర్యముతోను ఒక మహమ్మదీయ సామ్రాజ్యస్థాపనదోరణి అగుపడుచున్నది. దీని సాధనలో నున్న రాజకీయఆటంకములు, న్యాయస్థానఘటిక్కలతో నాటుగసక లేదు. కాని ఈద్వక్రపథముతోను, ఈతశయములతోను బ్రిటిషుపరిపాలనలో నున్న ఉత్తరసర్కారు వర్హారాలనుకూడ తిరిగిచేర్చవలెనని కోరుచున్నారు. ఈప్రాంతపు ఆకోట్ల ప్రజలు ఏండ్లతరబడి నుండి హైదరాబాదు ప్రస్తుత విధానమునకు భిన్నముగ వ్యతిరేకమైనపరిపాలనలో నుండి ౧౫౦ సంవత్సరములనుండి వినుగువిరామము లేకుండా స్వయం నిర్ణయాధికారపు హక్కునకై బ్రిటిషుప్రభుత్వముతో పోరాటము సలుపుచున్నారు. ఇంతేకాక స్వతంత్రభారతదేశమున ప్రత్యేక ఆంధ్రరాష్ట్రసిద్ధికై తీవ్రాందోళనసలుపుచున్నారు. వీరికమనకు అస్తిమితకాంతము వ్యత్యాసమున్నది. ఈగాంటి ప్రాంతమును అనటిపారులఅంగీకారముపొందుటకు ఏ శైనత్పప్తికరమైనసమాధానపద్ధతిని తెలుపక నే తిరిగిచేర్చుట సాధ్యపడునా! కాని నవాబుసాహెబుగారు "తమపాదము అచంచలము ఏమాత్రము కదలజాలదని" ఈగాటివిధానమును ఆలోచించుటకూడా అనవసరమనితలచుచున్నారు. "హైదరాబాదరాష్ట్రపు అంతరంగిక రాజ్యాంగవిధానము ఏవిధముగనుండగలదో! లేక ఏవిధానము నుండవలయునో! అనుసమస్యలుకదలికేని తెలుపలిసంబంధము పూర్ణస్వాతంత్రమునకై మాత్రమువ్వరైన నాతోకరస్పర్శముచేయ దలచిన ఆట్టివారిని నాతోసహచుర్యలుగ తీసికొనుటకు నేనుమాత్రము శంకించను" యని తమ మొన్నటిఉపన్యాసములో సెలవిచ్చుచున్నారు. ఈవిధమైన అధికారధోరణి గోప్యటనలు చేయుటవల్లగాని, లేక సింహగర్జనముల్లగాని, రాష్ట్రములో ఉన్నతరాజకీయాశయములకై బాధ్యతాయుత ప్రభుత్వలక్ష్యముకై నిరంతరము సాటుపడుచున్న వారిముచ్చటను సరకు చేయకపోయినను తిరిగివాపసుకావలెనని కోరుచున్న ప్రాంతపు అసంఖ్యాక ప్రజల విశ్వాసమును బడయుగలుగుదురా? పరస్పరవిశ్వాసములేనిది ఇట్టి సింహగర్జనములతో ఈసమస్యలు పరిష్కరింపబడజాలవు. రాజకీయములలో మారకృష్ణ సమయస్ఫూర్తివగ్గిన ఆత్యావసగము.

మం. రామచంద్రరావు
హైకోర్టు వకీలు

---

## ఉపవాసదీక్ష ఫలించుట

రాయరావుపేట, ఆగస్టు ౨౬.

ఆగ్రామ గ్రామములోని రాయరావుపేట, జనిగాలపేటలలో ౫ నలంగవరు ఎద్దల సాగసాగిన బ్రతికులను గైకొని భంగము చేసినందున శ్రీ మస్ దీనబంధుగారు ఉపవాసవ్రతము ప్రారంభించి రను సంగతి అందరికి తెలిసినదే. కాని దీక్ష నిర్విఘ్నముగా కొనసాగుచుండెను. రెండవరోజు సాయంత్రము రెండుగ్రామముల ప్రజలందరు వారు తిమందిరమునకువచ్చి ఏకగ్రీవముగా యికముందెన్నడు కల్లుద్రాగమని ప్రతిజ్ఞ చేసిరి. వీరందరికి ప్రతినిధిగా రైతుప్రముఖులలో ముఖ్యులు శ్రీ శాబెపల్లిపాపిరెడ్డిగారు ఆంజనేయ దేవాలయములో కొబ్బరికాయకొట్టి తాను హృదయపూర్వకముగా ప్రమాణము చేసి యింకా కడితరత్రాగుబోతు సోదరసోదరీమణులందరితో జేయించి శ్రీవారిని ఉపవాసవ్రతము చాలించుమని ప్రార్థించిరి.

ప్రజలందరు శ్రీపాపరెడ్డిగారిని పుష్పమాలాలంకృతులుగా జేసి వేనోళ్ల కొనియాడిరి. త్రాగుబోతువారలకందరికి ప్రతినిధియైనట్టి పాపిరెడ్డిగారేగాక శ్రద్ధతో యీకార్యమునందు పాల్గొనిన యువకులలో ముఖ్యులగువారు శ్రీమన్నిమ్మడి వాసుదేవారెడ్డిగారు గంగిశెట్టి సింగయ్యగారు, కాటెపల్లిసాంబయ్యగారు, బొగ్రమల్లయ్యగారు, విశ్వబ్రాహ్మణులగు బి. సత్తయ్యగారు, కొమట్ల ముత్తయ్యగారు, దాచపల్లి కృష్ణయ్య మొదలగు వారందరు కడుప్రశంసనీయులు. హరిజనులగు పోచమ్మపై మరి గొల్లకురుమలందరు మల్లన్న దేవునిపైన ప్రమాణముజేసి మద్యపానపిశాచమును పారదోలినారు. "ప్రతిగ్రామమున యువకులందరు యిదేపట్టుదలతో ప్రచారముచేసిన కడు తొందరగా యీ త్రాగుబోతుతనము నశించి మనజాతి, దేశము, ఉన్నతిగాంచి వన్నెకెక్కునని ఆశించుచున్నాము. ప్రజాధనమునవారు శ్రీ కొత్తపేటముస్లిగ్రామవాసులంపు మార్గదర్శకులైనందులకు ధన్యవాదము లర్పించుచున్నాము.

ఇట్లు, కోతి లక్ష్మీనృసింహారావు

---

నూతనశ్రీమా ... గాత్రముసే ... ఆయునను ... కష్టములవారిని ... స్వతంత్రజనమును గడపుటకును, లేక తమతదనంతరము తమబాధ్యులకు సహాయభూతము నుంచుటకును తగినంత సొమ్మును సమకూర్చగలరు.

## దేశరక్షణ నియమాల నిర్బంధాలు

దేశరక్షణ నియమాలక్రింద దేశములో కాంగ్రెసు ముఖ్యులు, సోషలిస్టు ముఖ్యులు, ఫార్వర్డు బ్లాకు రాజకీయ ఖైదీలు — ప్రథమశ్రేణి నాయకులు, సామాన్యులైన అనుచరులు గాక తక్కిన సాధారణ ప్రజలు — అరెస్టు చేయబడుచు న్నారు.

బెంగాలు కాంగ్రెసు మాజీ అధ్యక్షుడగు సుభాష్ చంద్ర బోసుగారి నెల్లూరు జిల్లా రాజకీయ మహాసభకు పోకూడదని మదరాసు గవర్నమెంటు గారు నిషేధము విధించినారు. గవర్నమెంటు గారి ఉత్తరువు ప్రకారము వారు వెళ్లలేదు.

మదరాసు రాష్ట్రములో సెప్టెంబరు తేదీన ...ను అరెస్టు చేసినారు.

బెంగాలు రాష్ట్రములో సుభాష్ చంద్రబోసు గారిపై దేశరక్షణ నియమాలక్రింద నేరములు నిర్ణయము చేయబడినవి. ఇక ఆ నేరములు బోసు గారిపై స్థిరపడునా లేదా యని విచారించవలసి యున్నది. మేజిస్ట్రేటు గారు అడిగిన దానికి బోసు గారు నేను ఈ విచారణయందు యిష్టము లేదనిరి. మరల విచారణ అక్టోబరు తేదీకి మార్చబడినది.

బీహారు రాష్ట్రపు ఫార్వర్డు బ్లాకు యొక్క మాజీ అధ్యక్షుడగు కమలాకాంత అజాదు గారు ఒక నెలక్రింద పాట్నాలో యిచ్చియుండిన ఉపన్యాసానికై సెప్టెంబరు తేదీ అరెస్టు చేయబడిరి.

వారు కిసాన్ నాయకుడగు పండిత కార్యానంద శర్మ గారిని నిర్బంధములో పోలీసు లుంచినందుకు ఆక్షేపణ తెలుపుకొరకు సమావేశపరచిన సభకు వచ్చినపుడు అరెస్టు చేయబడిరి. ఆ సభయందు నలుగురు వాలంటీర్లు అరెస్టు చేయబడిరి. తర్వాత ౧౨ మంది అరెస్టు చేయబడిరి.

భాయీ తెంబల్కర్ అను రత్నగిరి సోషలిస్టుకు ఒక సంవత్సరము కఠిన కారాగారవాస శిక్ష విధించబడినది.

పంచ్మహల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్ష కార్యదర్శులను చేరి ఒక సంవత్సరము కఠిన కారాగార వాసశిక్ష విధించబడినది.

మదరాసు రాష్ట్రములో తిరునేల్వేలి జిల్లాలో విక్రమసింగపురం గ్రామములో అనంతక్రిష్ణన్ అను కార్మిక నాయకుని అరెస్టు చేసినారు. కేరళ రాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యుడగు పి. యం. కృష్ణమోహన్ గారు కూడ అరెస్టు చేయబడినారు.

## రవీంద్రనాథ టాగూరు గారికి అస్వస్థత

రవీంద్రనాథ టాగూరు గారు కొంతకాలము ... క్రిత్తము కొలింపాంగ్ కొండల్లో అకస్మాత్ మూత్రకోశ వ్యాధితో బాధపడిరి. సెప్టెంబరు తేదీ రాత్రి వారికి నిద్ర సరిగా పట్టలేదు. తేదీ ఉదయము డార్జిలింగునుంచి సివిల్ సర్జను, మరికొందరు డాక్టర్లు వచ్చిరి. వారలందరియు మాటపై ఆ రాత్రియే టాగూరు గారిని కలకత్తాకు చేర్చిరి. టాగూరు గారి కుమారుడును కోడలును కూడ వచ్చి చేరుకొనిరి. తేదీ రాత్రి టాగూరు గారికి నిద్రపట్టెను. తేదీ ఉదయము వారు సంతోషముతో నుండి యుద్ధమును గురించియు, సైప్రాయి కోరితో గాంధీమహాత్ముని సంభాషణలను గురించియు అడిగిరి. ఈసంగతిని టాగూరుగారి అంతరంగిక కార్యదర్శి టెలిగ్రాం గాంధీమహాత్మునకు తెలియజేసిరి. టాగూరు గారి శరీరస్థితిని కనుగొని పోవుటకై శాంతినికేతనము నుండి చాలమంది జనులు చేరుచున్నారు.

గాంధీమహాత్ముడు సేవాగ్రామనుండి టాగూరుగారి అంతరంగిక కార్యదర్శికి ఈక్రింది టెలిగ్రాము పంపినారు:— "భగవంతుడు గురుదేవుని ఉబ్బులోనుండి ఉద్ధరించి, ఇదివరకు చేసినట్లే ఇప్పుడును మానవులకొరకై వారిని కాపాడుగాక"

ఇట్లే నేపాళమహారాజా, బెంగాలు గవర్నరు లనుండికూడ సందేశాలు వచ్చినవి.

---

సెప్టెంబరు తేదీన సేలంలో యస్. ఆర్. కృష్ణన్ అను కాంగ్రెసు ప్రచారకుడు అరెస్టు చేయబడెను. తిరుకోయిలూరులో సెప్టెంబరు తేదీ, తేదీలలో యుద్ధవ్యతిరేక ప్రచారక కరపత్రాలను గోడలపై అంటించినందుకు రామలింగం, సాంబన్, నమ్మాళ్వార్, సెట్టి, రాజగోపాల పిళ్ళై — అను కాంగ్రెసువారలు అరెస్టు చేయబడినారు.

కలకత్తాలో తేదీ మహేంద్రనాథ్, రవీంద్రనాథ మజుందారు అనువారలకు వరుసగా ఆరు—తొమ్మిది నెలల కఠిన కారాగారవాస శిక్ష విధించబడినవి.

అస్సాంలో సిల్చార్ లో తారాపాదభట్టాచార్య అను కాలేజి విద్యార్థి అరెస్టు చేయబడినాడు.

గౌహతిలో సభ్యులైనవారలు నేతల యిండ్లు సెప్టెంబరు తేదీ సోదా చేయబడినవి. అరెస్టు చేయబడలేదు.

## గోలకొండ డైరీ

మా ప్రకటనార్థమై చేరిన ఒకలేఖ యిట్లున్నది:—

"తమచే వి. పి. గా పంపబడిన ౧౯—౧—౪౦ నాడు పంద్రాడు "డైరీలు" అందినతోడనే, వాటికై వేచియుండిన సాహిత్యసేవకులకందజేసితిని. వారందరు విషయములను చక్కగా గమనించి యీక్రింది అభిప్రాయ మెల్లడించినారు. "తమచే ప్రచురింపబడిన, తెలుగుడైరీలు చిరకాలమునుండి, రాష్ట్రవిషయములందు చిమ్మచీకటిలో పడియున్న, మాపల్లెటూరివారి, పాలిటి కల్పవృక్షము.

ఇట్లు,
అయిరెడ్డి పశుపతిరెడ్డి, రైతు.
పోస్టు మడిపల్లి (పెద్దాపల్లి)
పెన్నంపల్లి"

## నవ్యకోమలివాణియో 'దివ్యవాణి'

(డాక్టర్ యం-జి-కృష్ణారావు సిద్దిపేట)

సీ. ఉద్యోగులెల్ల బవళించి యున్నవేళ జొలాడితీవు
జనరాంధ్రదేశంబ్ ప్రజ్వలించగ
అల్పులు పలుకు లాడుచుండెడి నీవు
ప్రొధపౌరుగా నావాణి వెలుగొంద
చెప్పుటడుగులచే తారులాడెడి నీవు
యొల వాగా—త్త్వన మెచ్చు జేల?
మొలకబట్టుమనగట్టు తెలంగాణమున నీవు
సకలస్వాతంత్ర్య ప్రసక్తి యేల
మూడునన్నుగు వను ౨౦ పూర్తిగాక
మెలగుబాలవు, తగునటే కల హాబుద్ధ
సిందుజన్మని "గోలకొండ" నెలతతోడ
నవ్యకోమలవాణి యో 'దివ్యవాణి'

గీ. పాళ్లగుడ్డలలోనింక పొదిగియుండు
శైశవమున, నీమజనని జనకులిటుల
కనిన ప్రేమను విడనాడి కఠినులయ్యు
ముసలిమగనికి గట్టిని పసుపుజేడిచి
రకటా! నీభవితవ్యసం ప్రాప్తియేదొ?
నవ్యకోమలవాణియో 'దివ్యవాణి'

---

"చదువవంపయ్యా! చదువవండీ!" — "చదివియితరులకు దెలుపండీ"

సత్యంవద-ధర్మంచర

# "వైదిక ధర్మ గ్రంథ మండలి"

"వెలసినదండోయి, వెలసిందీ!!! వై.
వెత్తిఖర్చులను విడనాడండీ, వేగమె సభ్యులుగా జేరండీ!,

## ఆశయములు

| | |
|---|---|
| అజ్ఞానంబును బోద్రోలంగా, | ఆంధ్రులనెల్లర మేలుకొలుపగా! |
| వేదధర్మముల వెదజల్లంగా, | హైదరాబాదు భాగ్యమునంగా! వై |
| శారీరక, ఆత్మిక, సామాజిక, | దారుణమగు వ్యాధుల బోకార్పగ, |
| ఆర్యఋషుల గౌరవము నిలుపగ | ఆర్యశీవితాదర్శము తెలుపగ, వై. |
| దొంగగురువుల దోపిడిగాంద్ర, | భంగుముద్రా వెడి పరబ్రహ్మముల |
| పొంగుచు తిరిగెడి టక్కుటమారుల, | సంగతి సమగ్రముగ తెలుపంగా, వై. |
| ఆర్యసమాజపు గ్రంథములెల్లను | ఆంధ్రులు తమితో జదువుకొనంగను |
| ఆంధ్రభాషలో అనువదింపగా, | అహర్నిశంబులు కృషిసలుపంగా వై. |
| మున్నూటరువది పుటలలోపల, | యెన్నిగ్రంథములు కొగల్గునోయవి |
| యన్నియు తపాల కర్చుభరించుచు, | క్రన్నన సభ్యుల కందజేయగా, వై. |
| సాలుకు రూపాయి పావలవినుడీ, | సాధారణ సభ్యుల రమ్మండీ |
| సరసులార మీ దయజూపండీ, | సర్వజనుల యజ్ఞానము బాపగ, వై. |

☞ ౩౬౦ పుటలకు, సంవత్సరచందా రు ౧-౪-౦ మాత్రమే.

## వెలువడిన గ్రంథములు

| | | | | |
|---|---|---|---|---|
| ౧. | వేదమే ఈశ్వరీయజ్ఞానము | వెల ౦-౩-౦ | పోస్టుఖర్చు | ౦-౧-౦ |
| ౨. | ఆర్యసమాజమన నేమి! | ,, ౦-౬-౦ | ,, | ౦-౨-౦ |
| ౩. | పంచమహాయజ్ఞ విధి | ,, ౦-౩-౦ | ,, | ౦-౧-౦ |
| ౪. | వైదికసంధ్యా రహస్యము | ,, ౦-౩-౦ | ,, | ౦-౧-౦ |

సూచన — పై నాలుగు గ్రంథముల నొకేసారి కొనువారికి ఒకరూపాయి మనియార్డరు అంపిన తపాలాఖర్చు మేమే భరించి గ్రంథముల నంపగలము. రూపాయికి తక్కువ ఆర్డరు ఇచ్చువారు పోస్టుఖర్చుసహా తపాలబిళ్ళలు పంపిన బుకుపోస్టుద్వారా పంపబడును.

తెలియువారు:—

పం. త్రిప్రగడ వేంకటేశ్వరరావు
పత్రికాధిపతులు
౫౦౧ దేవిదీనుబాగు, సుల్తానుబజారు, హైదరాబాదు, దక్కన్.

---



Khan and sons.

# వజీరుస్థానమునకు కాంగ్రెసు

## రాయబారుల నివేదనము

### సరిహద్దురాష్ట్రపు గవర్నరు ఆజ్ఞ

పెషావరు, అక్టోబరు 3

భారతకాంగ్రెసుసంఘమువారి కోరికపైన వజీరుస్థానమునకువెళ్ళి అక్కడివిశేషములను చెప్పవలెనని సరిహద్దురాష్ట్రములో దాడులను జరుపునిమిత్తం భారతకాంగ్రెసు కార్యవర్గ సభ్యులైన భూలాభాయిదేశాయి ఆసఫలీ గార్లు నిన్న ఇక్కడికివచ్చిరి. మీరు నేడుమధ్యాహ్నము డా॥ ఖానుసాహెబ్ గారింటికివెళ్లి మాట్లాడిరి. మీరు వజీరుస్థానమునకు వెళ్లుటకు అనుమతి నీయవలసినదని గవర్నరును టెలిఫోనులో కోరుటకు ఖానుసాహెబుగారు ప్రయత్నించిరిగాని అది సాధ్యపడలేదు. అందువల్ల ఖానుసాహెబుగారు నేడుమధ్యాహ్నము గవర్నరునకు సందేశమును పంపిరి. గవర్నరునాడింగలీలో వుండెను.

గవర్నరుగారిలేఖ

"ఖానుసాహెబుగారు నేడుమధ్యాహ్నం పంపిన తంతిసందేశముచేరినది. ప్రస్తుతసమయములో వీరిద్దరు వజీరుస్థానము వెళ్లుటకు అనుమతిని ఇచ్చుటకు కారణాలనందుకు నేనుచాల విచారించుచున్నాను. భూలాభాయిగారును, ఆసఫలీగారును బన్నూకు వెళ్ళులోగా నేనువారితో మాట్లాడగోరుచున్నాను." అనుసందేశమును స్వయముగా భూలాభాయి, ఆసఫలీగార్లకు తెలుపవలసినదని ప్రస్తుతము గవర్నరునుచూడవచ్చిన మేజర్ సికందరు మిర్జాగారిని గవర్నరు కోరెను.

సైబరులో పొలిటికలు ఏజెంటుగావున్న మేజర్ మిర్జాగారు రేపుసాయంకాలము ఖానుసాహెబుగారి యింటికివెళ్ళి గవర్నరు తెలుపుమనిన సంగతులను స్వయముగా భూలాభాయి, ఆసఫలీ, ఖానుసాహెబుగార్లకు తెలియచేసిరి.

కాంగ్రెసుప్రతినిధులు బన్నూకు వెళ్లుటకు ముందుగా గవర్నరును హోమటలు వ్యవధిలేదు. వీరు ఈనెల 2 వతేది సోమవారమునాడు బన్నూనుంచి పెషావరువచ్చినప్పుడు గవర్నరుతో మాట్లాడగలరని తెలిసినది.

పెషావరు కాంగ్రెసునాయకులతో సంప్రదింపులు

భూలాభాయి, ఆసఫలీగారు వజీరుస్థానసమస్యనుగురించి యిక్కడి కాంగ్రెసునాయకులతో సంభాషించిరి. సరిహద్దుజాతులవారి విషయములో ప్రభుత్వమువారు సరియైనపద్ధతి నవలంభించుటలేదని యిక్కడి నాయకులుచెప్పిరి "ఇండియాప్రభుత్వమువారు సరిహద్దుజాతులవారికి వార్షికవేతనములను యియ్యవలెను. వేతనమిత్తము అధికమైనధనమును వ్యయపరచవలెను వ్యవసాయమును పరిశ్రమలను వృద్ధినొందించుటకు గ్రాంటులను, బహుళ్ళుయియ్యవలెను. ఈజాతులవారికి మామూలు చదువును, చేతిపనులను నేర్పుటకు చాలపాఠశాలలను యేర్పరచవలెను" అనియిక్కడినాయకులుయోచించినారు.

—

[illegible]

—

తామున్నయిచ్చుచున్నామనియు, అందుచేత తమకున్న సౌకర్యాలు తీరిగివచ్చెనవియు ... నీటిపనులను ... మంజూరుచేయుచున్నారు.

—

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

సంవత్సరము చందా [illegible]
[illegible]
[illegible]
[illegible]
సంచికకు [illegible]
[illegible] పత్రికలకు
వేరు ప్రత్యేకము.

The only [illegible] Paper That reaches the masses In the Dominion

Best Medium for Advertisement

*Volume 15* **Hyderabad-Dn.** **Monday 7 October 1940** *Number 44*


## ఇండోచైనాపై జపానుదాడి

ఉత్తర ఇండోచైనాలో జపానుసేనలు ఆక్టో [illegible] తేదీనాటికి లోపాంగును చేరెను. చైనా [illegible] యుద్ధభాగములో నాకింగుపట్టణమును జపాను స్వాధీనపరచుకొని ఇండోచైనాపై పెద్దదాడిని [illegible] చైనావారు పోయినవారు [illegible] కొండలమధ్యగా ఇండోచైనాలోనికి [illegible] లోపాంగువద్దనే ఆంతమగును. ఈ క్రొత్తరోడ్డుమీదుగా జపాను సేన [illegible] ప్రవేశించేటట్లయితే [illegible] భాగములో సన్నాహపడుచున్నవి.

ఈలోగా చైనాలో అందరును బర్మారోడ్డుపై నిరోధమును బ్రిటను తొలగించవలసినదని [illegible] అంచనా వేయుచున్నారు. లండనులో చైనా [illegible] బ్రిటనుప్రధాని చర్చిలుగారితో [illegible] 8 వ తేదీని నర్పించినారు.

[illegible] చైనానుమాన్య [illegible] 8 వ తేదీ [illegible] విమానాలు [illegible] చియాంగ్‌కైషెకుగారి [illegible] ప్రతులను [illegible] ప్రతిక్రియ.

మీ హైవిదీని కనుగా [illegible] జపానుడిప్లొమాటు [illegible] బ్రిటనులకు లేనదీయుటకు [illegible] వచ్చిన [illegible] భయపడుచున్నారు. కాని [illegible] ప్రభుత్వమువారు [illegible] కనుగానుండు భూమిమీద [illegible] శిక్షణమిచ్చుచున్నారు. [illegible] జపానుడినవలు వచ్చిన [illegible] నాకాధికారు లనుచున్నారు.

జపానులో బ్రిటనులు

జపానుప్రభుత్వ రహస్యాంను బైటపెట్టుటకై వచ్చిన గూఢచారులను పేసుకున్నట్టే జపానులో ఆరెస్టుచేయబడిన [illegible] మంది బ్రిటిషువారిలో [illegible] నేరములు ధృవపరచబడినవి. మరిముగ్గురిపై ఇట్టి నేరములు ఆరోపించబడినవి. మరి [illegible] పరిశోధనచేయబడుచున్నది.

## గ్రంథనిషేధం

హైదరాబాదు ([illegible]) [illegible] "[illegible]" అను [illegible] గ్రంథాన్ని [illegible] ప్రభుత్వమువారు నిషేధించినారు.

## సత్యాగ్రహులు వర్ధాలో

హైదరాబాదు ([illegible]) [illegible] హైదరాబాదు [illegible] సత్యాగ్రహాన్ని చేస్తామని పేరులిచ్చినవారిలో [illegible] రావుగారు, అమ్మత్ పట్వవర్ధన్ [illegible] కొండా [illegible] రెడ్డిగారలు గాంధీ మహాత్మునిలోకి లిసి [illegible]

## కర్ణాటకమహాసభ

హైదరాబాదు([illegible]), [illegible] కర్ణాటక మహాసభ [illegible] విచారణలు [illegible] కర్ణాటక మహాసభ [illegible] అంగీకరించినారు.

## సిపాయివేషాల నిషేధం

హైదరాబాదు, [illegible] బ్రిటిషిండియా [illegible] హైదరాబాదురాష్ట్రములోను [illegible] ఇక [illegible] సిపాయిలవంటి వేషాలు [illegible]

[illegible]

## గోండులగోడు

హైదరాబాదు [illegible] బాబేఝరీలో జరిగిన దురంతాలనుగూర్చి విచారించుటకై హైదరాబాదుసంస్థాన హిందూ [illegible] విచారణసమితి [illegible] శ్రీనివాసరావు మోహిద్యార్ బి ఏ ఎల్ ఎల్ బి వకీలుగారును [illegible] విచారణకర్తలుగా ఏర్పాటుచేయబడినారు. వారు బాబేఝరీకి ప్రయాణమై వెళ్లినారు. పోలీసు మంత్రిగారికిన్ని ఈవార్త తెలిపినారు.

ఇదేవిషయంలో విచారణచేయుటకు [illegible] నరసింగరావు కాశీనాథరావు [illegible] రామాచారీగారలు [illegible] వెళ్ళియున్నారు.

## గాంధీజయంతి

హైదరాబాదు [illegible] హైదరాబాదు ఖాదీప్రచారకసంఘమువారు [illegible] ఆక్టోబరు [illegible] గాంధీజయంతిపనిచేసిరి. ఆ సేవలుసభకు వెళ్ళిరి. గొప్పగొప్ప నాయకులు ఉపన్యాసాలిచ్చిరి. [illegible] తామునధ్యక్షులాలనిస్థితిలో [illegible] సభకంపుచున్నామనియు [illegible] మాట్లాడిరి సిరాజిల్ హసన్ తిర్మిజీ గారు చెప్పినవాక్యాలందరికిని అహ్లాదముకలిగించెను. వారిట్లు చెప్పిరి "గాంధీగారు [illegible] కోట్ల భారతీయులకు [illegible] అహింసాసత్యములయొక్క మూర్తిమంతమగురూపము. రామచంద్రరావుగారు అధ్యక్షత వహించియుండిరి.

ఉస్మానియా అల్లరులసమితి

హైదరాబాదు, [illegible] ఉస్మానియావిద్యార్థులు చేసినఅల్లరులను విచారించుటకు [illegible] వెంకటసుబ్బారావుగారు పని ప్రారంభించినారు. ఆక్టోబరు [illegible] తేదినాడు ప్రారంభించి మరల ఆక్టోబరు [illegible] తేదినాటికి వాయిదావేసుకున్నారు.

## గద్వాలలో ఇత్తెహాదు

(స్వ.వి)

గద్వాలలో హిందూముసల్మానులలో ఏ లాటిభేదాలు లేకుండా ఇంతవరకుండెను—ఇప్పుడిప్పుడే విభేదాలు ప్రారంభమగుచున్నవి. ఈనాటకానికి నాందిరూపముగా ఇత్తెహాదుల్ ముస్లిమీనువారిశాఖ ఏర్పాటైనది. ఇంకొందరి [illegible] సిద్ధాంతప్రచారం చేయుచున్నారు. నూరీమసీదులో [illegible] అధ్యక్షతలో ఇత్తెహాదువారి సభజరిగెను. [illegible] గురించి ఉపన్యసించిరి. నానా తీర్మానాలు చేయబడెను. అధిక సంఖ్యాకులు [illegible] ఆ నేవిషయంపై చాలాఘాటుగా ఉపన్యాసాలుజరిగెను. శాఖయొక్క ఎన్నికలుజరిగెను సంఘము స్థిరంగా స్థాపింపబడెను. ఆల్ అజంప్రతి [illegible] ప్రభుత్వంవారి [illegible] గద్వాల ముసల్మానుల [illegible] ఏదో [illegible] దొరికినట్లు [illegible] తీర్మానంచేసివేసిరి. [illegible] ఎన్నుకోబడిరి.

## విచిత్రఅన్వేషణ

(స్వ-వి)

మంథెనలోని హైద్యాలయంలో "ఇంచుమించు అందరు హిందువులేనట" [illegible] ముసల్మానులకు మంచి బాగాయిద్యారట [illegible] ఏర్పాటుచేయవలెనని అజంన్యాసు వారు ఒకవిచిత్రప్రచారం చేయుచున్నారు

## జనపరిష్కారసంఘము

హైదరాబాదు దక్కన్ [illegible] ఈ క్రిందితాలూకాలలో మరొకసంఘం పనిచేయుటకు హైపరఘాలకు అజ్ఞఅయినది. ఔరంగాబాదు, జాల్నా, తుల్జాపూరు, లాతూరు, గుల్బర్గా, చింగోల, వరంగల్, ఖమ్మం.

## పురపాలకసంఘానికి నామకరణాలు

హైదరాబాదు [illegible] హైదరాబాదు సఫాయిసభలో కార్యనిర్వాహకులుగాను ఈ క్రిందివారిని ఒకసంవత్సరానికిగాను ప్రభుత్వమువారు నామకరణచేసినారు. ఆమీరలీఖాన్, వాహదలీఫాజల్, [illegible] ఆలీముద్దీన్ అహమ్మదు [illegible] మహబూబుకరన్, యల్. యన్. గుప్తా, గోవిందలాలుపిత్తి, శ్రీపతిరావు, నరసింహాచార్యజంగం, బి.యస్.వెంకటరావు, ఇటాలీయా, డాక్టర్ యస్.పి.రాజా గారలు

## ఉస్మానియా అల్లరులసమితి

హైదరాబాదు [illegible] ఉస్మానియావిద్యార్థులు అల్లరిచేసియుండిన సందర్భములో [illegible] గురించి విచారించి అభిప్రాయమిచ్చుటకు ప్రభుత్వంవారు ఒకవిచారణసమితి ఏర్పాటుచేసియుండిరికదా! దాని ఆధ్యక్షులు మధ్యప్రదేశము [illegible] కార్యనిర్వాహకము [illegible] ఇప్పుడు మరల గతసోమవారమునాడు వారుతిరిగి హైదరాబాదునగరానికి విజయంచేసినారు వారువచ్చి [illegible] అయినను ఇంతవరకు విచారణయొక్క వివరాలేమిన్ని తెలియరాలేదు.




Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Pr[illegible]derabad Dn, Editor- S. Prathapa Reddy. B. A. B. L.